కోవిడ్-19 వాక్సిన్

# వాస్తవాలు తెలుసుకోండి.

## వాక్సిన్లు ప్రతి ఒక్కరికీ ఉచితం.



- డబ్బు చెల్లించలేరని ఎవరికీ వ్యాక్సిన్ నిరాకరించడం జరగదు.
- మీ వలస స్థితి లేదా మీకు గుర్తింపు కార్డు లేదా వైద్య బీమా ఉందా అనేదానితో సంబంధం లేకుండా వాక్సిన్లు ప్రతి ఒక్కరికీ ఉచితం.

### కోవిడ్-19 రాకుండా వాక్సిన్ మిమ్మల్ని రక్షిస్తుంది.

- మీరు వాక్సిన్ వేయించుకున్న తర్వాత కూడా మీకు కోవిడ్-19 వస్తే, మీరు తీవ్రమైన అనారోగ్యం పొందకుండా వాక్సిన్ మిమ్మల్ని రక్షిస్తుంది.
- మీకు ఇంతకు ముందు కోవిడ్-19 వచ్చి ఉండినా, మీరు వాక్సిన్ తీసుకోవాలి.
- మీరు అర్హత పొందినప్పుడు బూస్టర్ మోతాదులను తీసుకోవడంతోపాటు మీ కోవిడ్-19 వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు తీసుకుంటూ ఉండండి.



### కోవిడ్-19 వాక్సిన్లు సురక్షితం మరియు ప్రభావవంతం. వాక్సిన్ మీకు కోవిడ్-19 కలిగించ లేదు.

- కోవిడ్-19 పొందటం కంటే ఇది ఎక్కువ సురక్షితమైనది.
- లక్షలాది మంది ప్రజలకు సురక్షితంగా వాక్సిన్ ఇవ్వబడింది.
- యు.ఎస్. చరిత్రలో మరే వాక్సిన్ దాని సురక్షిత గురించి ఇంతగా పరీక్షించబడలేదు.
- వివిధ జాతులు, తెగలు మరియు వయస్సులతో సహా, వేలాదిమందికి వాక్సిన్ సురక్షితమైనదని రుజువు చేయబడింది.
- కోవిడ్-19 వాక్సిన్ మీ డిఎన్ఏ (DNA) ను మార్చదు.



NRC-RIM
National Resource Center for Refugees, Immigrants, and Migrants

31 Oct 2022

మరింత సమాచారం కోసం: cdc.gov/coronavirus

# పార్శ్వప్రభావాలు సాధారణం.

పార్శ్వప్రభావాలు అంటే మీకు కోవిడ్-19 ఉంది అని అర్థం కాదు.

- పార్శ్వప్రభావాలు అంటే కోవిడ్-19 తో మీ శరీరం ఎలా పోరాడాలో నేర్పిస్తున్నది అని అర్థం.
- పార్శ్వప్రభావాలలో ఇవి ఉండవచ్చు:
  - మీరు వాక్సిన్ తీసుకున్న చోట చేతిపై నొప్పి లేదా వాపు.
  - తలనొప్పి, చలి వణుకులు లేదా జ్వరం.
- మీకు బాగా లేనట్లు అనిపిస్తే, మీకు బాగా అనిపించే వరకు కొద్ది రోజులు పని నుండి సెలవు తీసుకోవలసి ఉండవచ్చు.
- మీరు అలర్జీ లేదని రూఢీపరచుకోవడానికి, వాక్సిన్ తీసుకున్న తర్వాత మీరు 15-30 నిమిషాలు అక్కడే ఉండవలసి ఉంటుంది.

కోవిడ్-19 వ్యాక్సిన్లు యుక్తవయస్సును లేదా భవిష్యత్ పునరుత్పత్తిని ప్రభావితం చేయవు.

కోవిడ్ -19 వ్యాక్సిన్లు భవిష్యత్తులో పిల్లలను కనాలనుకునే వారికి మరియు గర్భిణీలు లేదా చనుపాలు ఇచ్చే సంరక్షకులకు సురక్షితమైనవి.

## ఎప్పటికప్పుడు మీ వాక్సిన్లు వేయించుకుంటూ ఉండండి.

- COVID-19 వ్యాక్సిన్లు తీవ్రమైన అనారోగ్యం, ఆసుపత్రిలో చేరడం మరియు మరణం నుండి రక్షిస్తాయి.
- మీకు అత్యధిక రక్షణ ఉండటానికి కోవిడ్-19 వాక్సిన్లు ఎప్పటికప్పుడు తీసుకుంటూ ఉండటం చాలా ముఖ్యం.
- వాక్సిన్స్ ఎప్పటికప్పుడు తీసుకుంటూ ఉండటం అంటే వాక్సిన్ రెండు మోతాదులు మరియు మీరు అర్హత పొందినప్పుడు బూస్టర్ మోతాదును తీసుకోవడము.
- మీరు ఎప్పటికప్పుడు వ్యాక్సిన్ తీసుకోకపోతే, మీకు కోవిడ్-19 వచ్చే, ప్రమాదకరంగా అనారోగ్యం పాలయ్యే లేదా మరణించే మరియు దాన్ని ఇతరులకు వ్యాపింపజేసే అవకాశం చాలా ఎక్కువ ఉంటుంది.

## వాక్సిన్లలో ఇవి ఉండవు

- చెడిపోకుండా చేసే పదార్థాలు
- గుడ్లు
- పంది ఉత్పత్తులు
- జెలటిన్
- లేటెక్స్
- ఏదైనా బ్రతికివున్న కోవిడ్-19 వైరస్

# టీకా తీసుకున్న తర్వాత సురక్షితంగా ఉండండి.

ప్రస్తుతానికి, ఎంత కాలం వాక్సిన్ మిమ్మల్ని రక్షిస్తుందో నిపుణులకు తెలియదు. వాక్సిన్ తీసుకున్న తర్వాత కూడా, కొనసాగించండి:

- మాస్క్ ధరించండి.
- సామాజిక దూరం పాటించండి.
- తరచూ చేతులు కడుక్కోండి.
- ఎక్కువగా తాకే ప్రదేశాలను తరచూ సూక్ష్మక్రిమిరహితం చేయండి.

NRC-RIM
National Resource Center for Refugees, Immigrants, and Migrants

మరింత సమాచారం కోసం: cdc.gov/coronavirus